





మార్పు చూపించాం

ఎన్‌డీఏ వంద రోజుల పాలనపై అమరావతిలో నిర్వహించిన శాసనసభా పక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో పవన్ కల్యాణ్, పురందేశ్వరి, హాజరైన పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల ఎమ్మెల్యేలు బొమ్మిడి నాయకర్, కనుమూరి రఘురామకృష్ణరాజు, బొలిశెట్టి శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, మంత్రి నిమ్మల రామానాయుడు, పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్‌కుమార్, బడేటి చంటి, చింతమనేని ప్రభాకర్, ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ తదితరులు

జడ్పీపై పసుపు జెండా

లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరి, సీఎం చంద్రబాబును కలిసిన జడ్పీ చైర్ పర్సన్ దంపతులు పద్మశ్రీ, ప్రసాద రావు. చిత్రంలో మంత్రి నిమ్మల, జిల్లా అధ్యక్షుడు గన్ని

సెంచరీ.. సూపర్ హిట్

కూటమి పాలనకు నేటితో వంద రోజులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి వంద రోజులు. జనం కోరుకున్నట్టు, వారి అభీష్టం మేరకు మార్పులు, చేర్పులు జరుగుతున్నాయి. యంత్రాంగం పనితీరులో మార్పు వచ్చింది. జిల్లాలో ఏ ఘటన జరిగినా తక్షణం కార్యాచరణకు దిగడంతో ప్రభుత్వం ఘన విజయాన్ని మూట కట్టుకోగలిగింది. మంత్రైనా, ఎమ్మెల్యే అయినా ప్రజల మధ్యే ఉండాలన్న స్ఫూర్తికి ఊతమిచ్చింది. ఆరోపణలకు, విమర్శలకు తావు లేకుండా నూరు రోజుల పాలన విజయవంతంగా సాగింది. కూటమి పక్షాలు రాజకీయంగా రాటు తేలాయి. వైసీపీ అనుకూలురంతా కూటమిబాట పట్టారు.

పాపాల పుట్ట తొలగి.. జనంకు సంక్షేమ ఫలాలు

(భీమవరం-ఆంధ్రజ్యోతి):

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకుంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనలో మార్పులు తీసుకువచ్చింది. అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. జిల్లాలోను కూటమి ప్రజా ప్రతినిధులు, నేతలు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. గడచిన వంద రోజులల్లో తుఫాన్‌లు, వరదలు జిల్లాను ముంచెత్తినా బాధితులకు అండగా నిలిచింది. వైసీపీ పాలనలో ఐదేళ్లపాటు డ్రెయిన్లు ప్రక్షాళనకు నోచుకోకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు ముంపు అధికమైంది. ప్రభుత్వం డ్రెయిన్లలో పూడికతీతకు ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం పెన్షన్ పెంచింది. వృద్ధులకు, ఒంటరి మహిళలకు నాలుగు వేలు, దివ్యాంగులకు ఆరు వేల రూపాయలు ఇచ్చింది. ప్రతీ నెల 1న అందజేస్తోంది. జిల్లాలో 2.34 లక్షల మంది పెన్షన్‌లతో లబ్ధి పొందుతున్నారు. ప్రతీ నెల పెన్షన్ కోసం 97 కోట్లు వెచ్చిస్తోంది. భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెంలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి కేవలం ఐదు రూపాయలకే అల్పాహారం, భోజనం అందిస్తున్నారు.

కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి అసలు సిసలైన ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. వైసీపీ పాలనలో సాగిన అరాచకాలు, దోపిడీలు, అవినీతి, ఏకపక్షం, రౌడీయిజం ఈ తరహా పరిస్థితులన్నింటిని సాగనంపి ఆ స్థానంలో ప్రజలు ఆశించిన విధానాలను ఒక గాటన పెట్టడం ఆరంభమైంది. వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు ఒక్క రోడ్డుకు మరమ్మతు చేయలేని పరిస్థితి ఉండగా.. తాజాగా దాని నుంచి బయటపడేందుకు వీలుగా ప్రతీ జిల్లాలోను రోడ్ల మరమ్మతులు మూడు నెలల్లో పూర్తి చేయాలంటూ నిధులను రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజుల క్రితమే విడుదల చేసింది.

కాల్వల ప్రక్షాళనకు ప్రతిపాదనలు

జిల్లాలో డెల్టా ప్రాంతం అధికం. పంట కాల్వలు, డ్రెయిన్లు ముఖ్య భూమిక వహిస్తున్నాయి. వాటిని ప్రక్షాళన చేసేందుకు రూ.43 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. పెండింగ్ ప్రాజెక్టు పనులను పరుగులు తీసేందుకు ప్రజా ప్రతినిధులు సంప్రదిస్తున్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలతో వేసవిలో ముందుగానే పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు డ్రెయిన్ల ప్రక్షాళనకు దాతలను సంప్రదించి లక్షలాది రూపాయలు సమీకరించారు. భీమవరంలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు గ్రామాల్లో మంచినీరు అందించేందుకు ప్రణాళిక రూపొందించారు. రూ.23 కోట్లతో ప్రతిపాదించారు. పెండింగ్‌లోని ఆకివీడు-దిగమర్రు రహదారి పూర్తయ్యేలా భూసేకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. అందుకోసం జాతీయ రహదారుల శాఖ భీమవరం బైపాస్ కోసం మూడు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తాడేపల్లిగూడెంలో క్రికెట్ స్టేడియంకు సన్నాహాలు చేస్తున్నారు. దాతలను సమీకరించి స్టేడియం నిర్మిస్తామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రకటించారు. తణుకు, నరసాపురం నియోజకవర్గాల్లో ఆరిమిల్లి రాధాకృష్ణ, బొమ్మిడి నాయకర్ అభివృద్ధి పనులకు ప్రణాళికలు చేస్తున్నారు. ఆచంటలోను ఆర్అండ్‌బీ రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జిల్లా మొత్తం మీద వందల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. మొత్తం మీద జిల్లా అభివృద్ధివైపు అడుగులు వేస్తోంది. వంద రోజుల పాలనపై ఈ నెల 20 నుంచి వారం రోజులపాటు వేడుకలు నిర్వహించాలని ఎంపీ, ఎమ్మెల్యేలతో అమరావతిలో నిర్వహించిన సమావేశంలో సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి జిల్లా నుంచి ఎమ్మెల్యేలు హాజరయ్యారు.



వేసవిని తలపిస్తున్న ఎండలు

ఆచంట/భీమవరం టౌన్, సెప్టెంబరు 18 : మొన్నటి వరకు వర్షాలు, వరదలు.. ఇప్పుడేమో వేసవిని తలపించే ఎండలు.. వాతావరణ సమతుల్యత దెబ్బతినడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. వారం రోజులుగా ఇదే పరిస్థితి. సెప్టెంబరులో ఎండలు మండుతుండడంతో ఉక్కబోత.. వేడిగాలులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. బుధవారం ఉదయం పది గంటల నుంచి ఈ తీవ్రత మరింత ఎక్కువగా ఉండడంతో మధ్యాహ్నం వేళ రహదారులు నిర్మానుష్యంగా వున్నాయి. జనం ఇళ్లకే పరిమితం అయ్యారు. ఏసీలకు పనిచెప్పారు. చల్లటి పానీయాలకు మళ్లీ డిమాండ్ పెరిగింది. వేసవి మాదిరి చెమటలు పడుతున్నాయి. మరో రెండు రోజులు ఈ ఎండలు ఉండే అవకాశం వుంది.



ఆక్వా విద్యార్థులకు ఊరట

నరసాపురం, సెప్టెంబరు 18 : పక్కా భవనాలు లేక తరగతులకు ఇబ్బందులు పడుతున్న ఆక్వా యూనివర్శిటీకి ఊరట లభించింది. గత ఏడాది ప్రారంభమైన ఆక్వా వర్సిటీలోని కోర్సుల్లో 60 మంది విద్యార్థులు చేరారు. ఈ ఏడాది మరో 60 మంది చేరనున్నారు. యూనివర్శిటీకి పక్కా భవనాలు లేకపోవడంతో తాత్కాలికంగా నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం పంచాయతీ పరిధిలో ఉన్న తుఫాన్ భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే సరైన మౌలిక వసతులు లేకపోవడం, ఈ ఏడాది మళ్లీ విద్యార్థులు పెరిగితే మరింత ఇబ్బందులు తప్పవు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీకి భవనాలు అద్దెకు ఇచ్చేందుకు స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం అంగీకారం తెలిపినట్లు కాలేజీ డీన్ నీరజ తెలిపారు. ఆమోదం కోసం ప్రభుత్వానికి ఫైల్ పంపించారు. గ్రీన్‌సిగ్నల్ రాగానే తరగ తులను ఇక్కడకు మారుస్తారు.



ఆటల పోటీలకు వేళాయె

నరసాపురం, సెప్టెంబరు 18: జిల్లాలోని 1,361 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం నుంచి ఆటల పోటీలు జరగనున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. ఈ నెల 24వ తేదీ వరకు మండల, నియోజకవర్గ స్థాయిల్లోను, ఇక్కడ ఎంపికైన వారితో 25 నుంచి 30 వరకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. ఇక్కడ రాణించి మంచి ప్రతిభ కనబరిస్తే రాష్ట్ర పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఇక్కడ రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహక అవార్డులతోపాటు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తారు. పోటీలన్నీ గ్రామీణ క్రీడలే. ముఖ్యంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, బ్యాడ్మింటన్, 100, 200, 300, 400 మీటర్ల పరుగు పందెలు ఉంటాయి. పోటీలను రెండుగా విభజించారు. 2011 జనవరి వరకు జన్మించిన వారంతా 14 ఏళ్ల వయసు కిందకు వస్తారు. 2008 జనవరి నెలాఖరు వరకు పుట్టిన వారు అండర్ 17 టీమ్‌లోకి వస్తారు. క్రీడాకారులకు స్కూల్ యాజమాన్యాలే భోజన సదుపాయాలు అందిస్తాయి. మండల స్థాయిలో పీఈటీలు పోటీలు నిర్వహిస్తారు. వాళ్లే నియోజకవర్గ స్థాయి, అక్కడ రాణించిన వారిని జిల్లా స్థాయికి తీసుకుని వెళతారు.

తక్కువ ధరకే నాణ్యమైన మద్యం

- జే బ్రాండ్ మద్యానికి చెక్ : రాష్ట్ర కేబినెట్ నిర్ణయం



పాలకొల్లు, సెప్టెంబరు 18: తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందించడంతోపాటు రాష్ట్రాన్ని గంజాయి రహితంగా చేయడం, మద్యపాన ప్రియులు కోరుకునే అన్నిరకాల పాతబ్రాండ్‌లను అందుబాటులో ఉంచడం తదితర నిర్ణయాలను బుధవారం రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్న దరిమిలా మద్యపానప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2019లో జగన్ అధికారంలోకి రాక ముందు వరకు మద్యం అమ్మకాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోనే ఉండేవి. జగన్ అధికారంలోకి వచ్చిన అనంతరం మద్యం అమ్మకాలను ప్రభుత్వం పరిధిలోకి తేవడమే కాకుండా, అప్పటి వరకు అందుబాటులో ఉన్న అన్నిరకాల మద్యం బ్రాండ్‌లను పక్కనపెట్టి జె బ్రాండ్ మద్యంతో మద్యపానప్రియుల ప్రాణాలతో చెలగాటమాడారు. నాసిరకం మందు పాత ధరలకంటే రెండు రెట్లు పెంచేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోకి గంజాయి వంటి మత్తుపదార్థాలు అధికంగా దిగుమతి అయ్యాయి. ఆంధ్ర రాష్ట్రం కాస్తా గంజాయి రాష్ట్రంగా పేరుతెచ్చుకునే పరిస్థితులను ఆ సర్కారు తీసుకొచ్చింది. నవ్యాంధ్ర ఏర్పడినపుడు రూ.60 నుంచి 90 ధర వున్న మద్యం జగన్ హయాంలో 100 నుంచి 200కు పెరగడంతో మద్యపానప్రియులు జగన్ ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే కాకుండా బహిరంగానే విమర్శించారు. ఈ పరిస్థితిల్లో కూటమి తమ ఎన్నికల హామీలో భాగంగా చంద్రబాబు తక్కువ ధరకే మద్యాన్ని అందిస్తానని ప్రకటించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన అనంతరం బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో మద్యం పాలసీపై నిర్ణయం ప్రకటించారు. రూ.100లోపు తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందుబాటులోకి తెస్తామన్న ప్రకటనపై మద్యపాన ప్రియులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీబీఎస్ఈ కాదు.. స్టేట్ పరీక్షలే

- ఉమ్మడి పశ్చిమలో 4,999 మంది టెన్త్ విద్యార్థులకు ఊరట
- తెలుగు, హిందీ సబ్జెక్టుల్లో అదనపు తరగతులు
- గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం
- కూటమి సర్కారు దిద్దుబాటు చర్యలు

ఏలూరు అర్బన్/భీమవరం ఎడ్యుకేషన్, సెప్టెంబరు 18 : టీచర్లకు ఎటువంటి ముందస్తు శిక్షణలు, విద్యార్థుల సంసిద్ధతలతో నిమిత్తం లేకుండా గత వైసీపీ ప్రభుత్వం ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రవేశపెట్టిన సీబీఎస్ఈ విద్యా విధానం క్షేత్రస్థాయిలో ఫెయిల్ కావడంతో ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలు రాయనున్న బాల బాలికలు నష్టపోకుండా విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఉమ్మడి పశ్చిమ గోదావరిలో మొత్తం 50 సీబీఎస్ఈ పాఠశాలలను ఎంపికచేశారు. ఇందులో ఏలూరు 34, పశ్చిమ 16 ఉన్నాయి. వీటిల్లో టెన్త్ పరీక్షలకు హాజరుకానున్న 4,999 మంది (ఏలూరు 3,170, పశ్చిమ 1829) బాల బాలికలకు మిగతా విద్యార్థుల మాదిరి రాష్ట్ర బోర్డు(ఎస్సీఈఆర్టీ) సిలబస్ ప్రకారమే పరీక్షలు నిర్వహించడం ద్వారా సమన్యాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ ప్రకారం తెలుగు సబ్జెక్టులో పాత పాఠ్య పుస్తకాల సిలబస్ ప్రకారమే ఇంత వరకు చదివిన సీబీఎస్ఈ విద్యార్థులకు ఈ ఏడాది రాష్ట్ర బోర్డు రూపొందించిన కొత్త సిలబస్ మేరకు టెన్త్ పరీక్షలు నిర్వహించేందుకు నిర్ణయించి నందున ఏర్పడిన లోటును భర్తీ చేయడానికి కార్యాచరణను చేపడుతోంది. సీబీఎస్ఈ ఐదు సబ్జెక్టుల విధానంలో హిందీ లేకపోవడంతో ఇప్పుడు స్టేట్ సిలబస్ ప్రకారం ఆ సబ్జెక్టును చేర్చి మొత్తం ఆరు సబ్జెక్టుల్లో పరీక్షలకు సంబంధిత విద్యార్థుల ను సంసిద్ధులను చేయాలని నిర్ణయించారు. ఉమ్మడి జిల్లాలోని సీబీఎస్ఈ పదో తరగతి విద్యార్థులందరికీ తెలుగు, హిందీ సబ్జెక్టుల్లో అదనపు తరగతులు తీసుకోవాలని టీచర్లను ఆదేశించారు. మార్చిలో జరిగే పరీక్షలకు సిలబస్‌ను ఈ ఏడాది నవంబరులో పూర్తి చేయాలని రాష్ట్ర అధికారులు ఆదేశించిన నేపథ్యంలో రెండు నెలల వ్యవధిలోనే సీబీఎస్ఈ విద్యార్థులకు తెలుగు, హిందీ సబ్జెక్టుల్లో అదనపు తరగతులు నిర్వహించాలని బుధవారం సంబంధిత పాఠశాలల హెచ్ఎంలకు, మండలాల ఎంఈవోలకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని 50 సీబీఎస్ఈ ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు 10,872 మంది (ఏలూరు 6,897, పశ్చిమ 3,975) ఉన్నారు.

ఓ విఫల ప్రయోగం

గత విద్యా సంవత్సరం ఎటువంటి ముందస్తు శిక్షణలు, పుస్తకాలు, తగిన సన్నద్ధత లేకుండా అప్పటి జగన్ సర్కార్ హడావుడిగా సీబీఎస్ఈ విద్యా విధానాన్ని ఎంపిక చేసిన పాఠశాలల్లో 9వ తరగతిలో ప్రవేశ పెట్టింది. వాస్తవానికి విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే సీబీఎస్ఈ బోధన చేపట్టాలి. కాని, ఏడాది చివరిలో టీచర్లపైన, విద్యార్థులపైన బలవంతంగా రుద్దింది. సీబీఎస్ఈ పాఠ్య పుస్తకాల సిలబస్ బోధనకు టీచర్లకు ఎటువంటి శిక్షణలు లేకుండా ప్రవేశ పెట్టడంపై ఉపాధ్యాయ వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చింది. విద్యార్థులు కొత్త విద్యా విధానానికి అలవాటు పడలేకపోయారు. ఏడాది గడిచినా లాభనష్టాలపై క్షేత్రస్థాయిలో బేరీజు వేసుకోకుండా ఈ ఏడాది కొనసాగించడానికే మొగ్గుచూపింది.

కూటమి ప్రభుత్వం సమీక్ష

అధికారాన్ని చేపట్టిన కూటమి ప్రభుత్వం దీనిపై సమీక్షించింది. సీబీఎస్ఈ టెన్త్ విద్యార్థులకు ఇటీవల ట్యాబ్ బేస్డ్ అసెస్‌మెంట్ పరీక్షలు నిర్వహించింది. ఇందులో 20 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఆ మేరకు సీబీఎస్ఈ పాఠ్యాంశాలను అర్థం చేసుకునే సామర్థ్యాన్ని చాలా తక్కువ మంది కలిగి ఉన్నారని నిర్ధారణ అయింది. ఈ విద్యా విధానంపై పిల్లల్లో ఐక్యూ లేదని, గతేడాదే 9వ తరగతిలో సీబీఎస్ఈ పాఠశాలల్లో చేరిన విద్యార్థులు పాఠ్యాంశాలను అర్థం చేసుకోలేక చాలామంది టీసీలు తీసుకుని ఇతర పాఠశాలలకు వెళ్లిపోయారని ఈ విద్యా విధానాన్ని పర్యవేక్షించే ఓ అధికారి చెప్పారు. ఆరో తరగతి నుంచే సీబీఎస్ఈ ప్రవేశపెడితే ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు వచ్చేవని, ఒకేసారి 9వ తరగతిలో ప్రారంభించి, సంబంధిత పాఠ్యాంశాల బోధనకు ఉపాధ్యాయులకు ఎటువంటి శిక్షణలు లేకుండా నిర్వహించడం వల్లే దుష్పరిణామాలకు దారి తీసిందని ఆయన విశ్లేషించారు.

వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ముదునూరి



నరసాపురం, సెప్టెంబరు 19 : పశ్చిమ గోదావరి జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా నరసాపురం మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజును నియమిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. పార్టీ ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ రంగనాధరాజును తప్పించి ముదునూరికి బాధ్యతలు అప్పగించారు. పార్టీ ఆవిర్భావం నుంచి ముదునూరి జగన్‌కు విధేయుడిగా ఉన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమలో పార్టీకి ఒక్క సీటు దక్కలేదు. అటు ప్రతిపక్ష హోదా కూడా దక్కకపోవడంతో పార్టీలో సీనియర్లు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పలువురు కూటమివైపు చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ముదునూరి పార్టీని ఏ మేరకు ముందుకు తీసుకుని వెళతారన్నది వైసీపీలో చర్చనీయాంశమైంది.

ఇసుక రవాణాకు లారీ యజమానుల అభ్యంతరాలు

పాలకొల్లు, సెప్టెంబరు 18 : ఇసుక రవాణా నిబంధనలు ఆమోదయోగ్యంగా లేవని జిల్లా టిప్పర్ లారీ యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. నూతన ఇసుక పాలసీలో భాగంగా గురువారం నుంచి ఆన్‌లైన్ విధానం అమలులోకి రానుంది. ఈ నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్‌లో జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి ఇసుక సరఫరాపై ట్రాన్స్‌పోర్ట్ యజమానులతో సమావేశం నిర్వహించారు. సరఫరాలో యూనియన్ నాయకులు పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 'నిర్ణీత కాలం ఉచిత ఇసుక సరఫరాకు కట్టుబడి ఉంటామని అగ్రిమెంట్ చేయడం, కొంత మొత్తాన్ని డిపాజిట్ చేయడం, స్టాక్ పాయింట్లలో స్లాట్ సమయం దాటితే లారీలకు ఫైన్ వేసే విధానం ఆమోదయోగ్యం కాదు. సరైన విధానాలను ప్రకటిస్తే మైనింగ్ శాఖలో ఎన్‌రోల్ చేసుకుంటామ'ని లారీ యజమానులు తెలిపారు. మైనింగ్ ఏడీ, డీటీసీతోపాటు ఉభయ గోదావరి జిల్లాల టిప్పర్ లారీ యజమానుల యూనియన్ నాయకుడు రావూరి రాజా, గరగపర్రు శ్రీను, కె.నాగరాజు, బొక్కా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని నచ్చిన మిల్లుకు అమ్ముకోవచ్చు : కలెక్టర్



భీమవరం టౌన్, సెప్టెంబరు 18 : ఖరీఫ్ ధాన్యం అమ్మకంలో రైతులు తమకు నచ్చిన రైస్ మిల్లును ఎంపిక చేసుకునే అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోళ్ల-సన్నద్ధతపై బుధవారం కలెక్టరేట్ కమిటీ సభ్యులతో సమీక్షించారు. 'ఏ రైతు కూడా తన పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదు. రైతు సమక్షంలో వారి గ్రామంలోనే రైతు సహాయక కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో సాధారణ ధాన్యం క్వింటాల్‌కు రూ.2,300, గ్రేడ్-ఎ ధాన్యం రూ.2,320గా కనీస మద్దతు నిర్ణయించింది. ధాన్యం విక్రయించిన రైతులకు త్వరితగతిన వారి ఖాతాలలో డబ్బులు జమ చేస్తాం. రైతే గోనె సంచులు, హమాలీలు, రవాణా ఏర్పాట్లు చేసుకుంటే, ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ మొత్తాన్ని చెల్లిస్తాం. జేసీ టి.రాహుల్‌కుమార్ రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామప్రసాద్, డీఎస్‌వో ఎన్.సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలపై కేంద్ర మంత్రి వర్మ నేడు సమీక్ష

భీమవరంటౌన్, సెప్టెంబరు 18 : కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ గురువారం దక్షిణ మధ్య రైల్వే అధికారులతో విజయవాడ డీఆర్ఎం కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న రైల్వే ప్రాజెక్టులు, కొత్త రైళ్లు, వందే భారత్ రైళ్ల కేటాయింపు, నర్సాపురం - కోటిపల్లి రైలు డబ్లింగ్ పనులు, భీమవరం, అత్తిలి, తాడేపల్లిగూడెం, నరసాపురం, తణుకు పట్టణాల్లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల, కోవిడ్ తర్వాత ఆగిన రైళ్ల పునరుద్ధరణ వంటి అనేక అంశాలపై చర్చించనున్నారు.

ఏలూరు రేంజ్‌లో ముగ్గురు సీఐలకు పదోన్నతులు

ఏలూరు క్రైం, సెప్టెంబరు 18 : ఏలూరు రేంజ్‌లో పనిచేస్తున్న సీఐలలో ముగ్గురుకు డీఎస్పీలుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర డీజీపీ ద్వారకాతిరుమలరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని ఏలూరు, కర్నూలు, విశాఖ రేంజ్ లలో పనిచేస్తున్న సీఐలలో సీనియార్టీని బట్టి 14 మందికి డీఎస్పీలుగా పదోన్నతి కల్పించారు. ఏలూరు రేంజ్‌కు చెందిన సీఐ గౌస్‌బేగ్‌కు డీఎస్పీగా పదో న్నతి కల్పించి ఇంటిలిజెన్స్ విభాగంలో నియమించారు. సీఐ రామచంద్రరావుకు డీఎస్పీగా పదోన్నతి కల్పించి మంగళగిరి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని ఆదే శించారు. సీఐ రామకృష్ణకు డీఎస్పీగా పదోన్నతి కల్పించి ఏపీ పోలీస్ అకాడమిలో పోస్టింగ్ ఇచ్చారు.అంతేకాకుండా అయనను కృష్ణా జిల్లా ఎయిర్‌పోర్టుకు అటాచ్డ్ డీఎస్పీగా నియమించారు.

రీసర్వే విధి విధానాలు స్పష్టం చేయాలి

ఏలూరు రూరల్, సెప్టెంబరు 18: ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్టుగా మారుస్తూ జీవో విడుదల చేశారని, ఈ జీవోలో విధివిధానాలను స్పష్టం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన రీసర్వే వల్ల చాలామంది రైతులు ఇబ్బందులు పడగా, కొంతమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రీసర్వేను నిలుపుదల చేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పి ఇప్పుడు రీసర్వే పేరు మారుస్తూ జీవో ఇచ్చారని, ఈ జీవో వల్ల రైతులు చాలామంది ఆందోళన చెందుతున్నారన్నారు. ఏడు వేల గ్రామాల్లో జరిగిన రీసర్వేలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. రీసర్వే జరిగిన గ్రామాల్లో ఏ రకంగా ముందుకు వెళ్లాలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

21న స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ ఎంపికలు

భీమవరం ఎడ్యుకేషన్, సెప్టెంబరు 18 : ఈనెల 21న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, 17 బాలబాలికలకు ఫుట్‌బాల్ ఎంపికలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లంట్ల, దేవరపల్లి మండలం నందు ఉదయం 8:30 గంటల నుండి జరగనున్నాయని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పిఎస్ఎన్ మల్లేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలలో పాల్గొనే విద్యార్థులు ఎంట్రీఫారం,మిడ్‌డే మీల్స్ అక్విటెన్స్ తప్పనిసరిగా తీసుకురావా లన్నారు. వివరాలకు రామకృష్ణ పీడీ 9441688434 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఒడిశా బృందం పర్యటన



కాళ్ళ, సెప్టెంబరు 18 : ఒడిశా మత్స్యశాఖ బృందం కాళ్ళ మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం పర్యటించింది. రైతులను యాజ మాన్య పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. సీస లి గ్రామంలో చేపలు, రొయ్యల చెరువుల సాగుతో పాటు కాళ్ళలో స్పాన్ హేచరీలను పరిశీలించారు. ఒడిశాలో వాటర్ స్ప్రెడ్ ఏరియా ఎక్కు వగా ఉన్నప్పటికీ అధిక దిగుబడులు రావడం లేదని ఇక్కడ రైతులు పాటిస్తున్న యాజమాన్య పద్ధతులు తెలుసుకుని తమ రాష్ట్రంలో మత్స్యసంపద పెంచు కునేందుకు వచ్చాన్నారు. సీసలి, చినకాపవరం మత్స్యశాఖ సహాయకులు సత్యనారాయణ, అహ్మద్ హుస్సేన్ ఉన్నారు.

పీజీ (లేటరల్ ఎంట్రీ) ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు

దివాన్‌చెరువు, సెప్టెంబరు 18: ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ప్రస్తుత వి ద్యా సంవత్సరానికిగాను రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం విశ్వవిద్యా లయ ప్రాంగణ కళాశాలలు, అనుబంధ కళాశాలలో వివిధ కోర్సుల కోసం రెండో సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ (లేటరల్ ఎంట్రీ)లో ప్రవేశానికి దరఖాస్తులను ఆ హ్వానిస్తున్నామని ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య వై.శ్రీనివాసరావు తెలిపారు. నాలు గు సంవత్సరాల యూజీ ఆనర్స్ డిగ్రీని పూర్తిచేసిన విద్యార్థి 3, 4వ సెమిస్టర్‌లలో పరిశోధనతో లేదా 3వ సెమిస్టర్‌లో మాత్రమే కోర్స్ వర్క్‌తో నాలుగవ సెమిస్టర్‌లో ప్రాజెక్టు వర్క్‌తో రెండు సంవత్సరాల పీజీ ప్రోగ్రామ్‌లలో 2వ సంవత్సరం/ 3 వసె మిస్టర్‌లో లేటరల్ ప్రవేశానికి అర్హులన్నారు.

చిన వెంకన్న హుండీ ఆదాయం రూ.2.05 కోట్లు



ద్వారకాతిరుమల,సెప్టెంబరు 18: చిన్న తిరుమలేశునికి హుండీల లెక్కింపు ద్వారా రూ. కోట్ల ఆదాయం సమకూరింది. 28 రోజుల కాలానికి జరిగిన ఈ లెక్కింపులో నగదు రూ2.05 కోట్ల నగదు, కానుకల రూపేణా 197 గ్రాముల బంగారం, 4.406 కేజీల వెండి లభించినట్లు ఈఓ వివరించారు. ప్రమోద కల్యాణ మండప ఆవరణలో బుధవారం భద్రతా ఏర్పాట్ల నడుమ లెక్కింపు నిర్వహించారు. రద్దయిన పాతనోట్లు రూ.500 (11), రూ.1000 (2), 2000(3)తో పాటుగా విదేశీ కరెన్సీ లభించింది.

వెలివేశారు..న్యాయం చేయాలంటూ ఆందోళన



ఏలూరు రూరల్, సెప్టెం బరు 18: గ్రామంలో పెత్తం దారులకు అడ్డు తగులుతున్నా మని దళితవాడ నుంచి తమను వెలివేశారని న్యాయం చేయాలని కోరుతూ భీమడోలు మండలం ఆగడాలలంక గ్రామానికి చెందిన పలువురు దళిత కుటుంబాలు బుధవారం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మత్తేబాబి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బాధితులు నల్లమెల్లి మరియమ్మ, పళ్ళెం నాగేశ్వరరావు, కంచర్ల రమణమ్మ, శిఖరపల్లి సంతోష్ తది తరులు మాట్లాడుతూ తాతల కాలంనుంచి ఆగడాల లంకలోనే నివాసం ఉంటు న్నామన్నారు. ఇటీవల గ్రామంలో ప్రతి సంవత్సరం తాము చేపలవేట నిమిత్తం ఉపయోగించుకునే భూమిని ఒక భూస్వామికి అప్పగించడంపై, మహిళలు బహిర్భూమిగా వాడే స్థలం ఆక్రమించి ఇళ్ళస్థలాలు ఏర్పాటు చేశారని, ఇలాంటి విషయాలపై తాము ప్రశ్నించగా పెత్తందారులు, పలువురు ప్రజాప్రతినిధులు తమను దళిత గ్రామం నుంచి బహిష్కరించినట్లు ప్రక టించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా మాట్లాడితే రూ.10 వేలు జరిమానా విధిస్తామని బెదిరించార న్నారు. ఇదెక్కడి న్యాయమని ప్రశ్నిస్తే ఇక్కడ కొల్లేరు రాజ్యాంగం నడుస్తోందని, అంబేడ్కర్ రాజ్యాంగం కాదని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళ కడుపులో 9 కిలోల కణితి

ఆపరేషన్ చేసి తీసిన డాక్టర్ అప్పారావు



పాలకొల్లు రూరల్,సెప్టెంబరు 18: పాలకొల్లు శ్రీదేవి నర్సింగ్‌హోమ్‌లో మహిళ గర్భం నుంచి 9 కిలోల కణితిని డాక్టర్ అప్పారావు శస్త్రచికిత్స చేసి తొలగించారు. ఆపరేషన్ చేయించుకున్న తూర్పుగోదావరి జిల్లా అంతర్వేదికి చెందిన వరికుర్తి లక్ష్మీ మాట్లాడుతూ తాను కొంతకాలంగా గల్ఫ్‌లో ఉన్నానని, అక్కడ కడుపు నొప్పి వచ్చేదని అలాగే భరించినట్టు తెలిపింది. పది రోజుల క్రితం అంతర్వేది వచ్చానని నొప్పి ఎక్కువగా ఉండటంతో డాక్టర్ అప్పారావుకు చూపించుకోగా స్కానింగ్ తీశారన్నారు. గర్భ సంచిలో పెద్ద సైజు కణితి ఉందని నిర్ధారించి సోమవారం రాత్రి ఆపరేషన్ చేసి తొలగించారని లక్ష్మీ తెలిపింది. ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నట్టు తెలిపింది.

కుక్కలు బాబోయ్..



తణుకు పట్టణంలో వీధికుక్కలు భయ పెడుతున్నాయి. ఎక్కడ పడితే అక్కడ గుంపులు గుంపులుగా సంచరిస్తూ వాహనదారులను, పాదచారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీటిని అరికట్టకపోవడంతో వాటి సంతతి బాగా పెరిగిపోయింది. దారిపోయేవారిపై దాడులకు తెగబడుతున్నాయి. గతంలో కుక్కలను పట్టుకుని దూరంగా ఉన్న ప్రాంతాల్లో వదిలేసే వారు. అలాగే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించేవారు. కుక్కల నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆపరేషన్లు చేయిస్తాం : రామ్‌కుమార్,కమిషనర్

వీధికుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తాం.ఇప్పటికే సంబంధించిన వైద్యులతో సంప్రదించాము. వారం రోజుల్లోగా అన్ని కుక్కలను పట్టుకుని కుటుంబ ఆపరేషన్లు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటాం.

-తణుకు

మందుల కోసం క్యూలో..



తణుకు జిల్లా ఆసుపత్రిలో వైద్యులు రాసిన మందులు తీసుకోవడానికి తిప్పలు తప్పడం లేదు.అన్ని విభాగాల వైద్యులు రాసిన మందులన్నీ ఒకేచోట తీసుకోవాల్సి ఉంది. దీంతో అక్కడ గంటల తరబడి క్యూలో నిలుచోవాల్సిన పరిస్థితి. పిల్లలతో ఉన్నవారు, అనారోగ్యంతో నీరసంగా ఉండేవారు అంతసేపు వేచి ఉండాలంటే ఇబ్బందే. ప్రతి రోజు కనీసం రెండు వందలమంది అయినా ఆసుపత్రికి పలు రకాల వైద్యం కోసం వస్తుంటారు. మందులు ఇచ్చేచోట ఒక్కరే ఫార్మాసిస్టు ఉంటారు. ఆమె మాత్రమే మందులు ఇస్తుంటారు. వాస్తవానికి మేల్, ఫీమేల్ అని బోర్డులు రాసి ఉంటాయి. అవి అలంకరణగా మాత్రమే ఉన్నాయి. ఎప్పుడూ ఎవరికి వారు ఇచ్చిన సందర్భాలు లేవు. అంతే కాకుండా రోగులు మందులు తీసుకున్న తర్వాత ఎపుడు ఏమందులు ఎలా వేసుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం మందులపై స్టిక్కర్లు అంటించి ఇచ్చే పరిస్థితి లేదు. ఈ సమస్యలపై సంబంధింత అధికారులు దృష్టి పెట్టాలని రోగులు కోరుతున్నారు.

సమస్యల చిట్టా..తీరేదెట్టా

శిథిలావస్థలో విలేజ్ క్లినిక్..



పోలవరం మండలంలో గత ప్రభుత్వ పాలనలో నిర్మించిన నూతన భవనాలు నిర్వహణ పర్యవేక్షణా లోపం వల్ల తుప్పలు, పొదలతో శిథిలావస్థకు చేరు కుంటున్నాయి. ఈ విషయంపై శ్రద్ధ తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుండడంతో కోట్లాది రూపాయలతో నిర్మించిన నూతన భవనాలు నిర్వహణ లేక వినియోగం లేక తుప్పలు, పొదలతో , పాములు విషకీటకాలు , చెదలు చేరి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. పోలవరం మండలంలో ఎంపీడీవో కార్యాలయానికి సమీపంలో నిర్మించిన విలేజ్ క్లినిక్‌ని, మండలంలో ఇతర నూతన భవనాలను గత ప్రభుత్వంలో మార్చి 11న ఆర్భాటంగా వైసీపీ నాయకులు, అధికారులు ప్రారంభించారు. ఆనాటి నుంచి నేటి వరకూ మండలంలో పలుచోట్ల అధికారులు నూతన భవనాలను వినియోగించకుండా చెదలు, పొదలు పట్టించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

- పోలవరం

చుట్టూ అనేక సమస్యలు.. పరిష్కారం చేయాల్సిన అధికారులు , గత ప్రజా ప్రతినిధులు పట్టించు కోలేదు.. వారి నిర్లక్ష్యం కారణంగా లక్షలు పోసి నిర్మించిన కొన్ని నిర్మాణాలు నిరుపయోగంగా మారాయి..సామాన్యుల సమస్యలపై దృష్టి సారించాలని, ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు..

చేపల మార్కెట్ భవనం ఎప్పటికి పూర్తయ్యేనో ?



తణుకు పట్టణంలోని సంతమార్కెట్ వద్ద ఆధునిక వసతులతో చేపట్టిన చేపల మార్కెట్ భవనం ఎప్పుడు పూర్తవుతుందో నని వ్యాపారులు ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే సంవత్సరాలు తరబడి భవనం పనులు జరుగుతున్నాయి. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న ఆరిమిల్లి రాధాకృష్ణ హయాంలో మున్సిపల్ సాధారణ నిధులు వెచ్చించి చేపల మార్కెట్ భవనం నిర్మాణ పనులు చేపట్టారు. అప్పట్లోనే ఎనభై శాతం మేర పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు చేసేలోపు ప్రభుత్వం మారింది. వైసీపీ అధికారంలోకి వచ్చింది. అప్పటి నుంచి దానిపై ఏమాత్రం దృష్టి పెట్టిన సందర్భాలు లేవు. ఎన్నికల ముందు మాత్రం పనులు పూర్తికాకుండానే ప్రారంభోత్సవం కూడా చేసేశారు. అయినా కూడా ఇప్పటికి దానిని వినియోగంలోకి తీసుకురాలేదు. అధికారులు స్పందించి తక్షణమే పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

- తణుకు

లక్షలు పోశారు.. నిర్లక్ష్యంగా వదిలేశారు



నిరుపయోగంగా ఇరిగేషన్ అతిథి గృహం

అత్తిలి ఇరిగేషన్‌శాఖ కార్యాలయం వద్ద 20 లక్షలకు పైగా వెచ్చించి అతిథి గృహం నిర్మించారు.2005వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ నిధులతో ఈ విశ్రాంతి భవనాన్ని నిర్మించారు. ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. కొన్నేళ్ళుగా దీని నిర్వహణ అటకెక్కింది. ఇక్కడ విశాలమైన గదులు ఉన్నప్పటికీ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో చెత్తా చెదారంతో నిండి ఉంది. గతంలో ప్రజా ప్రతినిధులు వచ్చినపుడు ఈ అతిథి గృహాన్ని వినియోగించుకునే వారు.లక్షలు వెచ్చించి నిర్మించిన అతిథి గృహం వినియోగంలోకి తీసుకు వస్తే ఉపయోగపడుతుందని పలువురు అంటున్నారు.

- అత్తిలి

అత్తిలిలో జలవనరుల శాఖ ఏఈ కార్యాలయం చెత్తాచెదారంతో నిండి ఉంది. కార్యాలయానికి ఎవరు వెళ్ళాలన్నా భయపడాల్సిన పరిస్థితి నెల కొంది. చెత్తాచెదారం నిండి ఉండడంతో విష పురుగులు సంచరిస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇరిగేషన్ శాఖ కార్యాలయం ఎప్పుడు తెరుస్తారో, ఎప్పుడు మూస్తారో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. పేరుకే కార్యాలయం తప్ప వినియోగంలో ఉండడం లేదని విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. అధికారులు స్పందించి ఇరిగేషన్ ఏఈ కార్యాలయాన్ని విని యోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.



పిచ్చి మొక్కలతో నిండిన జలవనరుల శాఖ ఏఈ కార్యాలయం



గౌరవ వందనం స్వీకరిస్తున్న డీజీపీ ద్వారకా తిరుమలరావు

మెరుగైన సేవలు అందించాలి : డీజీపీ

ఎస్పీలతో నేర సమీక్షా సమావేశం

ఏలూరు క్రైం, సెప్టెంబరు 18 : ప్రజలకు పోలీసులు మెరుగైన సేవలు అందించి జవాబుదారీగా ఉండాలని ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలని రాష్ట్ర డీజీపీ సీహెచ్ ద్వారకాతిరుమలరావు అన్నారు. ఏలూరులో బుధవారం ఉదయం ఏలూరు రేంజ్ పరిధిలో ఉన్న ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, కృష్ణా జిల్లా, కాకినాడ జిల్లా, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల ఎస్పీలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. నేరాల అదుపు, శాంతి భద్రతలను కాపాడేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వాహ నాలు పాతబడిపోయాయని వాటి స్థానంలో కొత్త వాహనాలు సమ కూరుస్తామన్నారు.సిబ్బంది కొరత అధిగమించేందుకు పోలీస్ రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టులకు సంబంధించి కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని వాటిని పరిష్కరించి భర్తీ చేస్తామన్నారు. మహిళలు, మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచా రాలను అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గంజాయి మాదక ద్రవ్యాలపై ప్రజలకు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న విద్యార్థులకు వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించాలన్నారు. సమావేశంలో ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్, ఏలూరు జిల్లా ఎస్పీ కిషోర్, పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహారావు, కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధరరావు, కాకినాడ ఎస్పీ విక్రాంత్ పటేల్, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ వడ్డేపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. అంతకు ముందు డీఐజీ కార్యాలయం వద్ద జిల్లా పోలీసులు గౌరవ వందనం చేశారు. డీఐజీ కార్యాలయంలో ఉన్న ఆయనను ఐజీ అశోక్‌కుమార్, ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి, ఎస్పీ కిషోర్‌లు పుష్ప గుచ్ఛాలు అందించి మర్యాద పూర్వ కంగా కలిశారు. జిల్లాలో శాంతి భద్రతల సమస్యలపై డీజీపీతో కలెక్టర్ చర్చిం చారు. జిల్లా పోలీసు అధి కారుల సంఘ అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వ ర్యంలో జిల్లా పోలీస్ అసోసి యేషన్ ప్రతినిధులు డీజీ పీని కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

వార్డెన్ శశికుమార్ సస్పెన్షన్

విద్యార్థినుల వేధింపుల కేసులో కొనసాగుతున్న పోలీస్ దర్యాప్తు

ఆశ్రమంలో తహసీల్దార్ ఆరా



ఏలూరు క్రైం, సెప్టెంబరు 18 : ఏలూరు అమీనాపేటలోని దయానంద సరస్వతి సేవాశ్రమంలో చదువుకుంటున్న విద్యార్థినులపై లైంగిక దాడి ఆరోపణలపై హాస్టల్ వార్డెన్ శశికుమార్‌ను సస్పెండ్ చేశారు. ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాల మేరకు అతడిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ బీసీ సంక్షేమశాఖ అధికారిణి నాగరాణి ఉత్తర్వులు జారీ చేశారు. చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లిలో యర్రకుంటపల్లి ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో గ్రేడ్-2 హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న శశికుమార్‌కు ఏలూరులోని స్టూడియో ఉంది. గ్రామీణ ప్రాంతాల నుంచి యువతులకు ఫోటోగ్రఫీ నేర్పిస్తానని తీసుకువచ్చి వారికి కెమెరాలు ఇచ్చి వివిధ వివిపీల కార్యక్రమాలకు తీసుకువెళ్ళి వారితో ఫోటోలు తీయిస్తూ విలాసవంతమైన జీవితాన్ని అలవాటు చేసి తన వలలో వేసుకునేవాడని చెబుతున్నారు. శశి కుమార్, ఆశ్రమానికి మేట్రిన్‌గా వ్యవహరిస్తున్న ఫణిశ్రీ, అతని మేనకోడలు లావణ్యలను పోలీసులు అరెస్టు చేయడానికి గాలింపు చేపట్టారు. ఏలూరు తహసీల్దార్ శేషగిరి బుధవారం ఆశ్రం వద్దకు వచ్చి అక్కడ ఉన్న సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ వసతి గృహంలో ఇంటర్ విద్యార్థినులు 12 మంది, డిగ్రీ ఇద్దరు, హైస్కూలు 19, ప్రాథమిక పాఠశాల విద్యార్థినులు ఏడుగురు మొత్తం 45 మంది ఉన్నట్లు గుర్తించారు. విద్యార్థినులందరూ తమ తల్లిదండ్రులతో ఇళ్ళకు వెళ్ళిపోయారు. వసతి గృహానికి ఎలాంటి అనుమతులు లేవని పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత శాఖ అధికారుల వైఫల్యంతోనే అక్కడ వసతి గృహం కొన సాగుతుందని విమర్శలు వస్తున్నాయి. ఏలూరు డీఎస్పీ శ్రావణకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు దర్యాప్తు ముమ్మరం చేశాయి. బాలికకు జిల్లాలోని ఒక ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు.

శశికుమార్‌ను శిక్షించాలి

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 18 :విద్యార్థినుల పట్ల ప్రభుత్వ వసతి గృహం వార్డెన్ శశికుమార్ అసభ్యకరంగా ప్రవర్తించడంపై ప్రభుత్వం వేగంగా పోలీసు దర్యాప్తు చేయించి నిందితునిపై కఠినచర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కె.నాని, స్త్రీవిముక్తి సంఘటన్ జిల్లా కార్యదర్శి చిన్ని, పీడీఎస్‌వో జిల్లా కార్యదర్శి మోహన్ చేశారు. సహకరించిన అతని బంధువులపైనా కేసు నమోదు చేయాలని కోరారు.



తనిఖీలు చేస్తున్న విజిలెన్సు అధికారులు

వంట నూనె నిల్వలపై విజిలెన్స్ తనిఖీలు

ఏలూరు క్రైం, సెప్టెంబర్ 18 : వంట నూనెలపై కస్టమ్స్ సుంకం పెంచే అవకాశం ఉందని, పండుగ సీజన్‌లో వంట నూనెల డిమాండ్ ఉన్న నేపథ్యంలో ధరలు అధికంగా పెంచుతున్నారనే సమాచారంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రాష్ట్ర ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు. ఏలూరు లోని శ్రీగాదంశెట్టి వెంకట సుబ్బారావు దుకాణంలో నూనె నిల్వలను తనిఖీ చేసి 15 కేజీల ఆయిల్ డబ్బాలపై అమ్మకం ధరను నమోదు చేయని కార ణంగా షాపు యజమానిపై లీగల్ మెట్రాలజీ అధికారులు కేసు నమోదు చేశారు. నూజివీడు పట్టణంలో విజయలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ హోల్‌సేల్ ట్రేడర్స్‌లో తనిఖీ చేసి అక్కడ నిల్వలో వ్యత్యా సాలు ఉండడంతో చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని రోహిణి ట్రేడర్స్, రోహిణి ఎంటర్‌ప్రైజెస్ హోల్ సేల్ ఆయిల్ ట్రేడర్స్‌లో తనిఖీలు చేయగా వ్యత్యాసాలు ఉండడంతో చర్యలు నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదించారు. తణుకు పట్టణంలో వరలక్ష్మి జనరల్ స్టోర్స్, ఆయిల్ ట్రేడర్స్ ప్యాకింగ్ యూనిట్, మెస్సార్స్ గణేష్ ఆగ్రో ఆయిల్ ఇండస్ట్రీలో తనిఖీలు చేశారు. ఒకే రకమైన ఆయిల్స్‌పై వేర్వేరు ధరలు ఉండడాన్ని గుర్తించి లీగల్ మెట్రాలజీ అధికారులు కేసులు నమోదు చేశారు. భీమవరం పట్టణంలో కారుమూరి వెంకటేశ్వరరావు ఆయిల్ అండ్ కిరాణా మర్చంట్స్‌లో తనిఖీలు చేసి 15 కేజీల డబ్బాలపై అమ్మకం ధర నమోదు చేయని కారణంగా కేసు నమోదు చేశారు. అంతేకాకుండా తూని కలు కాటాపై సంబంధిత ముద్ర లేని కార ణంగా షాపు యజమానిపై కేసు నమోదు చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, విజిలెన్స్ డీఈఈ శ్రీనివాసన్,విజిలెన్స్ సీఐ శివరామకృష్ణ, విజిలెన్స్ ఈఈ శ్రీనివాసరావు, రూపేష్‌వర్మ, అనిల్‌బాబు, విజిలెన్స్ ఏజీ శ్రీధర్, విజిలెన్స్ తహసీల్దార్ కన్యాకుమారి, ఏవో సురేష్, విజిలెన్స్ ఎస్ఐ రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

క్రైమ్ కార్నర్

పేరుపాలెం బీచ్‌లో యువకుడి గల్లంతు..



గంధం ప్రవీణ్‌కుమార్ (ఫైల్ ఫొటో)

భీమవరం క్రైం, సెప్టెంబరు 18 : తన అన్నయ్య పుట్టినరోజు సందర్భంగా ఇంట్లోని వారంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆ ప్రాంతంలో వినాయకచవితి సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమా నికి వెళ్ళారు. సరదాగా గడుపుదామని బీచ్‌కు వెళ్ళగా అక్కడ ఆ యువకుడు సముద్రంలో గల్లంతయ్యాడు. భీమవరం మెంటేవారి తోటకు చెందిన గంధం రాజు, రత్నం దంపతులకు ఇద్దరు కుమారులు. ఇద్దరూ ఒక బిస్కెట్ కంపెనీలో పనిచేస్తు న్నారు. బుధవారం రాజు పెద్ద కుమారుడు ప్రభుచరణ్ పుట్టిన రోజు సంద ర్భంగా ఆనందంగా గడిపారు. అనంతరం రాజు చిన్నకుమారుడు గంధం ప్రవీణ్ కుమార్ (17)మరో ఆరుగురు కలిసి కారులో మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్‌కు వెళ్ళారు. అక్కడ అందరూ స్నానం చేస్తుండగా పెద్ద అలలకు ప్రవీణ్‌కుమార్ గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీ సులు అక్కడ గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం వరకు అన్న సంత ర్పణ కార్యక్రమంలో పాల్గొని అందరితో సరదాగా గడిపిన ప్రవీణ్‌కుమార్ గల్లంతు అవ్వడంపై తల్లితండ్రులతో పాటు ఆ ప్రాంతం యువత విషా దంలో ఉన్నారు.

తండ్రి మందలించాడని ఆత్మహత్య

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 18: నాన్న పులి కథలా ఓ యువకుడి ఆత్మహత్య ఉదంతం తాడేపల్లిగూడెంలో కలకలం రేపింది. తాడే పల్లిగూడెం యాగర్లపల్లికి చెందిన షేక్ అమీర్ (25) అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. మద్యానికి బానిసై రోజూ ఇంటికి ఆలస్యంగా వస్తుండ టంతో తండ్రి తరచూ తిట్టేవాడు. ఇద్దరు పిల్లలు పుట్టినా ఇంకా బాధ్యత రాలేదని, బాధ్యతగా ఉండాలని చెప్పేవాడు. దీంతో అమీర్ తాను చచ్చి పోతానని బెదిరించేవాడు. మంగళవారం రాత్రి కూడా ఆలస్యంగా ఇంటికి రాగా తండ్రి మందలించాడు. గతంలో మాదిరిగానే అమీర్ నేను చచ్చి పోతానంటూ ఇంట్లోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. కోసం తగ్గాక వాడే వస్తా డని తండ్రి అనుకున్నాడు. కాసేపటికి అనుమానంతో తలుపులు పగలకొట్టి చూసేసరికి ఫ్యాన్‌కి వేలాడుతూ అమీర్ కొట్టుకుంటున్నాడు. వెంటనే అతన్ని కిందకు దించి తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించేసరికి అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.పట్టణ ఎస్సై నాగ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఎంతోమంది ఆపదలో ఉన్న వారిని ఆసుపత్రికి తరలించిన అమీర్ విగతజీవిగా పడి ఉండటంతో తోటి అంబులెన్స్ డ్రైవర్‌లు తట్టుకోలేకపోయారు.మృతదేహాన్ని పట్టణంలో ర్యాలీగా అమీర్ ఇంటికి అక్కడ నుంచి శ్మశాన వాటికకు తరలించారు.

58 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 18: అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఓ వ్యానును మండలంలోని లక్ష్మీనగర్ వద్ద బుధవారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధీర్ తెలిపారు. నల్లజర్ల మండలం ఘంటావారి గూడెంకు చెందిన ఉన్నమట్ల వెంకటరమణకు చెందిన వ్యానులో చింత లపూడి మండలం ప్రగడవరం నుంచి 58.40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి తరలిస్తున్నారు. కామవరపుకోట మండలం కళ్లచెరువుకు చెందిన చిక్కాల సత్యన్నారాయణ సహకారంతో ఈ బియ్యాన్ని మండపేటలో ఉన్న హోటల్‌లో అమ్మేందుకు తీసుకెళ్తున్నారు. సమాచారం అందుకున్న సివిల్ సప్లై డిటి మాధవరావు పోలీసుల సహకారంతో లక్ష్మీనగర్ వద్ద పట్టుకుని ద్వారకాతిరుమల పోలీస్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కాలువలో పడి బాలుడి మృతి



ఏలూరు క్రైం, సెప్టెంబరు 18 : సరదాగా ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కాలువలో పడి బాలుడు మృతి చెందాడు. ఏలూరు గ్జేవియర్ నగర్‌కు చెందిన శనగవరపు రామకృష్ణ ఏలూరు లోని ఒక హోటల్‌లో వంట మేస్త్రిగా పని చేస్తు న్నాడు. ఆయనకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు బాలవిఘ్నేష్ 6వ తరగతి చదువుతున్నాడు. బుధవారం బాల విఘ్నేష్ అతని సోదరి కలిసి ఇంటి సమీపంలోని జడ్పీ ఛైర్మన్ ఇంటి ఎదురుగా ఉన్న తమ్మిలేరు కాలువ వద్ద ఆడుకుంటూ కాలువలో దిగారు. ప్రమాదవశాత్తు వారు మునిగిపోతుండగా అక్కడి వారు బయటకు తీశారు. ఈ సమాచారం అందుకున్న ఏలూరు టూటౌన్ సీఐ కోటేశ్వరరావు తన సిబ్బందితో హుటా హుటిన వెళ్ళారు. బాలుడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. అప్పటికే విఘ్నేష్ మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. ఎంఎల్‌సీగా నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వా సుపత్రి మార్చురీకి తరలించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



భీమవరం క్రైం, సెప్టెంబరు 18 : భీమవరం రెండవ పట్టణ పరిధిలో చెక్కవారి వీధిలో గుర్తు తెలియని వ్యక్తికి ఫిట్స్ రావడంతో అక్కడ స్థాని కులు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు.ప్రభు త్వాసుపత్రికి తీసుకువెళ్ళగా అక్కడ అతను మృతి చెందాడని వైద్యులు తెలిపారు. పోలీసులకు సమా చారం అందడంతో గుర్తు తెలియని వ్యక్తిగా నిర్ధారించారు. మృతునికి 35 సంవత్సరాలు ఉంటాయని ఎవరైనా గుర్తిస్తే టూటౌన్ సీఐ, టూటౌన్ ఎస్‌కు గాని సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

గవర్నర్‌ను కలసిన ఉద్యాన వర్శిటీ వీసీ



తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 18: రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను రాజ్‌భవన్‌లో డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన వర్శిటీ ఉపకులపతి డాక్టర్ కె.గోపాల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వర్శిటీ పరిస్థితిని వివరించారు. ఆయన వెంట రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు ఉన్నారు.

రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భీమవరం ఎడ్యుకేషన్, సెప్టెంబరు 18 : రాయలంలో సుమారు రూ.60 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అంజిబాబు బుధవారం శంకుస్థాపన చేశారు. ముందుగా రూ.20 లక్షలతో సీసీ రోడ్డు, రూ.40 లక్షలతో మైక్రో ఫిల్టర్‌లలో రెండు వాటర్ ట్యాంకుల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ఈ అభివృద్ధి పనులు నెలరోజుల్లోనే పూర్తి చేస్తామన్నారు. రాలయం జనరల్ సెక్రటరీ పత్తి హరివర్ధన్, మాజీ సర్పంచ్ గుడిసి సూరిబాబు, రాలయం మాజీ సర్పంచ్, ఇన్‌చార్జి కోళ్ళ రామచంద్రరావు (అబ్బులు), టీడీపీ రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ళ నాగబాబు (పండు), తాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు కోళ్ళ సీతారాం, యర్రంశెట్టి శివకృష్ణ, కోళ్ళ సీతారామయ్య, టీడీపీ రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారధి, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



పెంటపాడు, సెప్టెంబరు 18: గత వైసీపీ ప్రభుత్వం రహదారుల అభివృద్ధి గాలికి వదిలేసిందని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ప్రత్తిపాడు జాతీయ రహదారి జంక్షన్ నుంచి తాడేపల్లిగూడెం సెకండ్ ఫ్లైఓవర్ వరకు జరుగుతున్న రహదారి మరమ్మతు పనులను బుధవారం ఆయన పరిశీలించి పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు.

కోట సచ్చిదానంద శాస్త్రి సంతాప సభ

భీమవరంటౌన్, సెప్టెంబరు 18 : శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కళాకారులు, కళ సంస్థలు, పట్టణ ప్రముఖులతో బుధవారం హరికథ బ్రహ్మ పద్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి సంతాప సభ నిర్వహించారు. లయిన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వి.గోపి, అల్లూరి సీతారామరాజు సంగీత కళా నాటక పరిషత్ కార్యదర్శి ఎ.ప్రకాష్, కళా రంజని నాటక పరిషత్ అధ్యక్షుడు జి.శ్రీనివాస్, చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు బి.శ్రీనివాసరావు, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ ఆయన సేవలను కొనియాడారు. ప్రముఖ మృదంగ విద్వాంసులు కె.సుబ్బారావు. నిర్వాహకులు సీహెచ్.రంగసాయి, కె.చినబాబు, ఎం.పూర్ణచంద్రరావు, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాడి రైతులకు పశువుల దాణా అందజేత

యలమంచిలి, సెప్టెంబరు 18: పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఏనుగువానిలంక, యలమంచిలిలంక, గంగడపాలెం గ్రామాల్లో పాడిరైతులకు పశువుల బుధవారం దాణా పంపిణీ చేశారు. ఏనుగువానిలంకలో 360 బ్యాగులు, యలమంచిలిలంకలో 260 బ్యాగులు, గంగడపాలెం 100 బ్యాగులను కూటమి నాయకులు పాడిరైతులకు అందజేశారు. మండల పశువైద్యాధికారి పి.చంద్రశేఖరరెడ్డి, ఎన్డీఏ నాయకులు ఎం.పెద్దిరాజు, ఇ.ప్రమీల, ఎం.శ్రీనివాస్, బి.హరికిషోర్, సీహెచ్.అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

పాలకొల్లు అర్బన్, సెప్టెంబరు 18 : ప్రధాని మోదీ పుట్టిన రోజు వేడుకలను బుధవారం పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో విశ్వమానవత వృద్ధుల ఆశ్రమంలో నిర్వహించారు. వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు జి.కుమార్, సీనియర్ నాయకులు ఎం.శివయ్య, జి.ఈశ్వరబాబు, కె.ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

● తణుకు : దువ్వలో ఒలింపిక్ క్రీడాకారిణి దండి జ్యోతికశ్రీని సత్కరించి నగదు బహుమతి అందజేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకట రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అయితంపూడి శ్రీదేవి, సింహాద్రి లక్ష్మణకుమార్ గుప్తా పాల్గొన్నారు.

● నరసాపురం రూరల్ : స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.

తోట సీతారామలక్ష్మికి సత్కారం


సీతారామలక్ష్మిని సత్కరిస్తున్న నాయకులు

భీమవరం అర్బన్, సెప్టెంబరు 18: కూటమి వంద రోజుల పాలనపై ప్రజలలోకి వెళ్లేందుకు వారం రోజుల కార్యక్రమాన్ని సీఎం చంద్రాబాబు సిద్ధం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్‌చార్జి తోట సీతారామలక్ష్మి అన్నారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో పట్టణ మండలాల కమిటీ అధ్యక్షకార్యదర్శులతో మాట్లాడుతూ వంద రోజుల పాలనపై బీజేపీ, జనసేన నాయకులతో కలిసి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ముందుగా తోట సీతారామలక్ష్మి పుట్టిన రోజున అందుబాటులో లేకపోవడంతో పార్టీ నాయకులు కేక్ కట్ చేయించి సత్కరించారు. పార్టీ నాయకులు కొల్లేపర శ్రీనివాస్, రేవు వెంకన్న, కవూరు పృథ్వీశంకర్, ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు, గూడురి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి, ఆర్ఎస్‌లకు నివాళులు

భీమవరం అర్బన్, సెప్టెంబరు 18: సీతారం ఏచూరి, ఆర్.సత్యనారాయణ రాజు (ఆర్ఎస్) మరణం కార్మిక వర్గానికి తీవ్ర లోటని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జేఎన్వీ గోపాలన్ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి, ఆర్ఎస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నెల 25న భీమవరం చాంబర్ ఆఫ్ కామర్స్ హాల్లో ఆర్ఎస్ సంస్మరణ సభ జరుగుతుందన్నారు. బి.వాసుదేవరావు, డి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

భీమవరం క్రైం, సెప్టెంబరు 18 : గరగపర్రు రోడ్డులోని డీమార్టు సమీపంలో వాహనం ఢీకొని వ్యక్తి గాయపడినట్లు టూటౌన్ ఎస్ఐ రెహమాన్ చెప్పారు. పట్టణానికి చెందిన డి.మావుళ్లు ఈ నెల 15న గరగపర్రు రోడ్డులో మోటారు సైకిల్‌పై వెళుతుండగా టాటా సుమో వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతని బంధువులు చికిత్స కోసం రాజమహేంద్రవరం ఆస్పత్రిలో చేర్పించారు. మావుళ్ల కుమార్తె దుర్గాభవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

షార్ట్ సర్క్యూట్‌తో రేకుల షెడ్డు దగ్ధం

భీమవరం క్రైం, సెప్టెంబరు 18 : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రేకుల షెడ్డు దగ్ధమైంది. భీమవరం అగ్నిపమాక అధికారి సీహెచ్ సూర్యప్రకాషరావు తెలిపిన వివరాలు ప్రకారం దిర్సుమర్రు గ్రామం కొత్తపేటలో కొప్ప వెంకట్రావు రేకుల షెడ్డులో సోమవారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. సమచారం అందుకున్న భీమవరం అగ్నిపమాక సిబ్బంది అక్కడకు వెళ్లి మంటలను అదుపు చేశారు. రూ.మూడు లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని సూర్యప్రకాషరావు తెలిపారు.

కోడిపందేల శిబిరంపై దాడి

యలమంచిలి, సెప్టెంబరు 18: నేరేడుమిల్లిలో కోడిపందేల శిబిరంపై బుధవారం దాడిచేసి 11 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.లక్ష నగదు, 4 పందెంకోళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గుర్రయ్య తెలిపారు.

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు నమోదు

ఉండి, సెప్టెంబరు 18 : అధిక కట్నం తీసుకురావాలని వేధిస్తున్న భర్తపై కేసు నమోదు చేసినట్లు ఉండి ఎస్ఐ నజీర్ ఉల్లా తెలిపారు. ఉండి తోటకు చెందిన చిగురుపాటి రాజ్‌కుమార్‌కు అదే గ్రామానికి చెందిన కర్మిషాకు 2020లో వివాహం జరిగిందన్నారు. అప్పుడు ఇచ్చిన కట్నం కాకుండా ఇప్పుడు మరలా అధిక కట్నం తీసుకురావాలని వేధిస్తున్నాడని, దీంతో భార్య కర్మిషా పోలీసులకు ఫిర్యాదు చేసిందన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

వరద బాధితులకు విరాళాల వెల్లువ


ఎమ్మెల్యే బొలిశెట్టికి రూ. 15 లక్షల విరాళం అందజేస్తున్న రైస్ మిల్లర్లు


రాయల గ్రామం తరుపున రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే అంజిబాబుకు అందిస్తున్న అబ్బులు


ఎమ్మెల్యే పితాని ద్వారా తహసీల్దార్‌కు చెక్కు అందజేస్తున్న కరుగోరుమిల్లి గ్రామస్థులు

తాడేపల్లిగూడెం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రూ.15 లక్షలు

తాడేపల్లిగూడెం అర్బన్, సెప్టెంబరు 18: విజయవాడ వరద బాధితుల సహాయం కోసం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపు మేరకు బుధవారం జనసేన క్యాంపు కార్యాలయం వద్ద పలువురు బొలిశెట్టికి విరాళాలు అందజేశారు. తాడేపల్లిగూడెం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నుంచి రూ. 15 లక్షలు, మారంపల్లి గ్రామానికి చెందిన జనసైనికులు రూ. 30 వేలు విరాళంగా అందజేశారు.

బిల్డర్స్ అసోసియేషన్ రూ.2 లక్షలు

భీమవరం టౌన్, సెప్టెంబరు 18 : భీమవరం బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు దాట్ల శ్రీరామరాజు రూ.25 వేలు, చెన్నాంశెట్టి సత్యనారాయణ రూ.25 వేలు, గన్నాబత్తుల శ్రీనివాస్ రూ.25 వేలు, ద్వారక రంగరాజు రూ.25 వేలు, కలిదిండి అర్జున్ రాజు రూ.25 వేలు, కురిశేటి కాశీ రూ.25 వేలు, అల్లూరి కృష్ణ మోహన్ రాజు రూ.25 వేలు, మరొకరు రూ.25 వేలు మొత్తం రూ. రెండు లక్షలను ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు.

రాయల గ్రామస్థులు రూ.5 లక్షలు

భీమవరం అర్బన్, సెప్టెంబరు 18: ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) నివాసంలో భీమవరం పాత ఇనుమ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు బొమ్మిడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి గంటా త్రిమూర్తులు, సభ్యులు కలిసి విజయవాడ రూ.2,01,000లను ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. అలాగే రాయలం గ్రామ ప్రజల తరుపున రూ. 5 లక్షల చెక్కును మాజీ సర్పంచ్ కోళ్ల అబ్బులు చేతుల మీదుగా ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులుకు అందజేశారు. టీడీపీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థశారధి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు, కోళ్ల సీతారం, బర్రె నేహ్రూ, ఇందుకురి రామలింగరాజు, గొలగని సత్యనారాయణ, దువ్వా లోకేష్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు, బొమ్మిడి ప్రసాదు, వినయ్, పీ కృష్ణ, మంద సత్యనారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు, విద్యార్థుల సాయం

ఆకివీడు, సెప్టెంబరు 18 : జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి డీఈవోకు రూ.20,124ల చెక్కును అందచేశారు. హెచ్ఎం టి. పోతురాజు, ఉపాధ్యాయులు ఎం.వెంకటస్వామి, వెంకటేశ్వరరావు, వెంకట్రావు తదితరులు ఉన్నారు.

కరుగోరుమిల్లి గ్రామస్థుల సాయం రూ.లక్ష

ఆచంట, సెప్టెంబరు 18: కరుగోరుమిల్లి గ్రామస్థుల ఆధ్వర్యంలో రూ.లక్షా వెయ్యి 116ర్లు చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ద్వారా ఇన్‌చార్జి తహసీల్దార్ సుగుణ సంధ్యకు అందించారు. సర్పంచ్ అల్లం పద్మావతి, ఎ.సూర్య ప్రకాష్, యు.లక్ష్మణరావు, ఎస్.మురళీకృష్ణ, యు.గణేష్, ఎం.ఏడుకొండలు, కె.నాగరాజు, ముత్యాల బాపిరాజు పాల్గొన్నారు.




ఎమ్మెల్యే అంజిబాబుకు అందజేస్తున్న బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు రూ.2 లక్షలు, పాత ఇనుము వ్యాపారస్తుల సంఘం నాయకులు రూ.2 లక్షలు


ఆకివీడులో డీఈవోకు చెక్కు అందచేస్తున్న ఉపాధ్యాయులు

పోషకాహారం తీసుకోవాలి

పాలకొల్లు అర్బన్, సెప్టెంబరు 18: గర్భిణులు, బాలింతలు, ఆరేళ్ల చిన్నారులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ అర్బన్ సెక్టార్ సూపర్ వైజర్ పి.సత్యవేణి సూచించారు. శంభునిపేటలోని (రామయ్యహాలు) అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాల ప్రారంభమయ్యాయి.

● ఆచంట : గర్భిణులు సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా పండంటి బిడ్డకు జన్మనిస్తారని సర్పంచ్ కోట సరోజిని అన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద పౌష్టికాహార మహోత్సవం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి జీవీ నాగ బాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

● పెనుగొండ : జిలం చెరువు అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం. విజయ కుమారి ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. సీహెచ్‌వో దానమ్మ, స్కూలు టీచర్ సీహెచ్ భాను తేజస్వి, కె. తులసి ఎల్ ఉషశ్రీ, కె. సత్యనారాయణ, ఆయాలు పాల్గొన్నారు.

● అత్తిలి : తిరుపతిపురంలో పోషకాహార మాసోత్సవాల సందర్భంగా పోషకాహారంపై ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ప్రమోదకుమారి అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ ఎం.శ్రీదేవి మాట్లాడారు. సీమంతాలు జరిపించారు.

● ఉండి సెప్టెంబరు 18: సంత మార్కెట్‌ను ఐటీఐ విద్యార్థులు బుధవారం శుభ్రం చేశారు. చెత్తను చీపుర్లతో తుడిసి పరిశుభ్రం చేశారు. ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ గ్రామంలోని అన్నిచోట్లకు వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. ఐటీఐ కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీలకు మంచి రోజులు

భీమవరం అర్బన్, సెప్టెంబరు 18: చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అమలుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడంతో బీసీలకు మంచి రోజులు వస్తున్నాయని టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్ బోక్కా సూరిబాబు హర్షం వ్యక్తం చేశారు. చెన్నరంగనిపాలెంలో బుధవారం సమావేశం నిర్వహించారు. బీసీ రిజర్వేషను మంత్రి వర్గ సమావేశంలో ఆమోదించడం ఆనందంగా ఉందన్నారు. జగన్ ప్రభుత్వంలో బీసీ కులాలు తీవ్రంగా నష్టపోయారన్నారు. గౌడ సాధికారి సమితి డైరెక్టర్ జంపన ధనరాజ్, బీసీ నాయకులు చల్లబోయిన సుబ్బారావు, పాలా శ్రీరాం దాసు తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాలో 16 మంది ఎంపిక

పాలకొల్లు, సెప్టెంబరు 18: స్థానిక చాంబర్స్ కళాశాలలో బుధవారం వికాస (కాకినాడ) నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 16 మంది ఎంపికయి నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. వివిధ కంపెనీల హెచ్‌ఆర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి స్కూల్లో రెడ్ కలర్ డే

పాలకొల్లు అర్బన్, సెప్టెంబరు 18: స్థానిక ఎల్ఆర్‌పేట మాంటిస్సోరి స్కూల్లో ఓజోన్ పొరపరి రక్షణ దినోత్సవం సందర్భంగా బుధవారం రెడ్ కలర్ డే సెలబ్రేషన్లు జరిపారు.

గణపతి నిమజ్జనాలు, అన్న సమారాధనలు


నరసాపురంలో ఎమ్మెల్యే నాయకర్‌కు జ్ఞాపికను అందిస్తున్న కమిటీ సభ్యులు


అన్న సమారాధనలో పాల్గొన్న ఆంధ్రజ్యోతి బీఎం హరిబాబు, టీబీఆర్ అధినేత భోగేశ్వరరావు, ఈతకోట తాతాజీ

భీమవరం టౌన్ / భీమవరం ఎడ్యుకేషన్/నరసాపురం టౌన్/ఉండి/ఆచంట/నరసాపురం టౌన్, సెప్టెంబరు 18 : భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గణేష్ నిమజ్జనం వేలాది మంది విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేలంలో రూ.27 వేలకు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ అధ్యాపక బృందం లడ్డూను దక్కించుకున్నారు. ప్రాంగణంలో ఉన్న చెరువులో గణనాథుని నిమజ్జనం చేశారు. డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ మురళీకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. ఉండి మండలం కోలమూరు, పాములపర్రులో గణపతి ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఆచంట వేమవరంలో 23 కేజీల లడ్డూను గ్రామానికి చెందిన బోళ్ళ చిన్న రూ. 99 వేలకు దక్కించుకున్నారు. నరసాపురంలో వశిష్టా గోదావరిలో భారీగా గణేష్ నిమజ్జనాలు జరిగాయి. బాల గణపతి కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాయకర్‌ను ఘనంగా సత్కరించారు. భీమవరం, రెస్ట్ హౌస్ రోడ్ లోని జాలర్ల రెండో వీధిలో అన్న సమారాధన నిర్వహించారు. వన్ టౌన్ ఈఐ నాగరాజు, మాజీ కౌన్సిలర్ వి.రాఘవులు, ఎం.ఐజక్ బాబు, జాలర్ల సంఘం అధ్యక్షుడు కె.పోతురాజు, ఇ.ముల్లి నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు

టీబీఆర్‌లో భారీ అన్న సమారాధన

పెంటపాడు, సెప్టెంబరు 18: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా అలంపురం టీబీఆర్ సైనిక్ స్కూల్ ప్రాంగణంలో సంస్థ అధినేత తనుబుద్ధి భోగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. 'ఆంధ్రజ్యోతి' బీఎం బి.హరిబాబు, నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఈతకోట తాతాజీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భక్తులు భారీగా హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కరస్పాండెంట్ పద్మావతి, డైరెక్టర్ రవికిరణ్, హెచ్ఎం కల్యాణి, ఏవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా అవగాహన ర్యాలీలు

నరసాపురం టౌన్, సెప్టెంబరు 18: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పురపాలక కార్యాలయం నుంచి పురవీధుల గుండా ర్యాలీ సాగింది. ప్లకార్డులు చేత బట్టి కౌన్సిలర్లు, ఉద్యోగులు, సిబ్బంది నినాదాలు చేశారు. చైర్‌పర్సన్ వెంకటరమణ కమిషనర్ అంజయ్య, వైఎస్ బాబులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

● తాడేపల్లిగూడెం అర్బన్ : ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యవేక్షించాలన్నారు.

● కాళ్ళ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో దోమల మందు పిచికారీ చేశారు. పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

● ఉండి : గణపవరం రోడ్డులో శుక్రవారం నుంచి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని డ్వామా ప్రాజెక్టు అధికారి కె.ప్రభాకరరావు, ఫారెస్ట్ అధికారి డీఏ కిరణ్ తెలిపారు. ఉండి-గణపవరం రోడ్డులు మొక్కలను నాటే ప్రాంతాన్ని అధికారుల బృందం బుధవారం పరిశీలించింది. ఎంపీడీవో రవీంద్ర, ఈవోపీఆర్డీ రామకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ఉండిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. శుభ్రతపై ప్రతీ ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు. ఉండి అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ రామ్మూర్తి, కో కన్వీనర్ గాదిరాజు వెంకటేశ్వరరాజు పాల్గొన్నారు.


మొగల్తూరు ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు

● పెనుగొండ : వడలి గ్రామంలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ స్కూలు వద్ద మానవహారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి పీఏ రామకృష్ణ ప్రతిజ్ఞ చేయించారు. ఉప సర్పంచ్ వలపన నరేష్, మేకా శివయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● మొగల్తూరు : స్థానిక నంబర్ వన్ యూపీ పాఠశాల ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు ప్రథమ చికిత్స చేశారు. ఈవోఆర్డీ ఎం.నవీన్ కిరణ్, పంచాయతీ కార్యదర్శి గంగన్న, సచివాలయ కార్యదర్శులు జి.సుబ్బారావు, శ్రీనివాస్ అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

● తణుకు ఆర్టీసీ బస్టాండులో డిపో మేనేజర్ గిరిధర్‌కుమార్, సిబ్బంది, యూనియన్ నాయకులు, గ్యారెజీ సిబ్బంది, స్వీపర్‌లతో కలసి ప్రతిజ్ఞ చేయించారు. డీపీటీవో కార్యాలయం ఎస్‌టీఐ రామాని బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

● గణపవరం : కాశిపాడు , సీహెచ్ అగ్రహారం గ్రామాల్లో దోమల మందు పిచికారీ చేశారు. సరిపల్లెలో సర్పంచ్ చనుమూరి లక్ష్మీభవాని, గ్రామ కార్యదర్శి రామాంజనేయులు పర్యవేక్షించారు. ఎంపీహెచ్‌వో వెంకటేశ్వర్లు, గ్రామ ఇన్‌చార్జి కార్యదర్శి రామకృష్ణుడు, ఆరోగ్య సహాయకుడు ఎస్.రాజు పాల్గొన్నారు.

● పాలకొల్లు రూరల్ : కాపవరంలో పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణులకు శ్రీమంతాలు, యూపీ స్కూల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించారు. సర్పంచ్ కోలాటి రాధ, ఉప సర్పంచ్ అంగర వీరభద్ర కుమార్ (చిన్న) , వార్డు సభ్యుల, కార్యదర్శి డి.శ్రీనివాస్, పిహెచ్‌సి సిబ్బంది గుడాల హరిబాబు, అంగన్‌వాడీలు, సత్యవాణి, డ్వాక్రా, ఆశాలు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విరాళం రూ.1,48,840లు


కలెక్టర్ నాగరాణికి చెక్కు అందచేస్తున్న ఎంఈవో రవీంద్ర

ఆకివీడు, సెప్టెంబరు 18 : విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయం కింద మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి రూ.1,48,840లు చెక్కును బు ధవారం ఎంఈవో రవీంద్ర జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణికి అందచేశారు. కార్య క్రమంలో డీఈవో, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాబ్జికి విరాళాల అందజేత


బాబ్జికి విరాళాలు అందజేస్తున్న పెంటపాడు టీడీపీ నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్, సెప్టెంబరు 18: టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జికి స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులువిరాళాలు అందజేశారు. పెంటపాడు టీడీపీ నాయకులు రూ.1.50 లక్షలు, యానాలపల్లి నుంచి రూ.15 వేలు, దర్శిపర్రు రూ.20 వేలు, వెంకట్రామన్నగూడెం రూ.38 వేలు, రాచర్ల రూ.40,500లు, ముదునూరు రూ. 20 వేలు, కె.పెంటపాడు రూ.52,500లు, బి.కొండేపాడు నుంచి రూ.10వేలు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో టూటౌన్ కు చెందిన టీడీపీ నాయకులు రూ.1.50 లక్షలు విరాళంగా అందజేశారు. కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న తదితరులు పాల్గొన్నారు

పారిశుధ్య కార్మికులు నడిచే దేవుళ్లు : కలెక్టర్


పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోటులు అందిస్తున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం టౌన్, సెప్టెంబరు 18 :పారిశుధ్య కార్మికులు నడిచే దేవుళ్లని మన అందరి ఆరోగ్య బాధ్యతలు వారే మోస్తున్నారన్నారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉన్నారు భీమవరం ఆదర్శనగర్‌లో స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోటు కిట్స్‌ను బుధవారం కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డీటీడీసీ బాబు సుమారు రూ.1.50 లక్షల విలువైన 380 రెయిన్ కోట్ కిట్లను సమకూర్చగా వాటిని కలెక్టర్ పంపిణీ చేశారు. ట్రస్టు చైర్మన్ డీటీడీసీ బాబు, గౌరవాధ్యక్షుడు డాక్టర్ అల్లూరి వంశీకృష్ణ, ట్రస్టు సభ్యుడు డాక్టర్ ప్రియాంక వర్మ, మునిసిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం

యోగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందని కలెక్టర్ నాగరాణి అన్నారు. ఆదర్శ కాలనీలో అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్, సాకారాత్మ ఫౌండేషన్ సంకల్ప సమాధి యోగ ఆధ్యాత్మిక ఆరోగ్య సేవా సంస్థ సిద్ధ ఆశ్రమం సంయుక్తంగా ప్రేమ్ నిరంతర గురూజీ డాక్టర్ నాన్న ఆధ్వర్యంలో సంకల్ప సమాధి యోగ కార్యక్రమం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ఇంతటి సంకల్ప సిద్ధి కార్యక్రమమును నిర్వహిస్తున్న అల్లూరి వెంకట రాఘవ రాజు చారిటబుల్ ట్రస్టుచైర్మన్ పీవీఎస్ఎస్ఎన్ రాజును అభినందించారు. ఎంఎస్ సర్జికల్ ఆంకాలజి, ట్రస్టుమెంబర్ డాక్టర్ అల్లూరి వంశీకృష్ణ, డెర్మటాలజీ ఎండీ, ట్రస్టు మెంబర్ డాక్టర్ ప్రియాంక వర్మ మాట్లాడారు. డీటీడీసీ బాబు ప్రేమ్ నిరంతర గురూజీ డాక్టర్ నాన్న, గ్లోబల్ సర్వీస్ కోఆర్డినేటర్ లైయిన్స్ ఇంటర్నేషనల్ సీహెచ్ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి మహాత్మాగాంధీ జయంతి పక్షోత్సవాలు

భీమవరంటౌన్, సెప్టెంబరు 18 : క్విట్ ఇండియా స్థూపం వద్ద శ్రీవిజ్ఞాన వేదిక, జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో జరగనున్న మహాత్మాగాంధీ జయంతి పక్షోత్సవాల బ్రోచర్‌ను బుధవారం ఆవిష్కరించారు. భీమవరం సబ్ రిజిస్ట్రార్ జి.నందేశ్వరరావు,ఎస్‌టీవో ఎ.రవివర్మ, టీడీపీ రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారథి, జనసేన నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ, నిర్వాహకులు చెరుకు వాడ రంగసాయి మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు మహాత్మాగాంధీ జయంతి పక్షోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇ.ప్రసాద్ రాజు, ఎ.సుబ్రమణ్యం పాల్గొన్నారు.

2కే రన్ విజేతలు



పెనుమంట్ర, సెప్టెంబరు 18 : మార్టేరు పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ 2కె రన్ బుధవారం నిర్వహించారు. ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్టుకు చెందిన షేక్ సిరాజ్ బాషా మొదటి విజేతగా, మునకల సాంబ సూర్య రెండో విజేత నిలిచారని ట్రస్ట్ ఫౌండర్ ఇంటర్నేషనల్ బాస్కెట్బాల్ ప్లేయర్ సత్తి సుబ్బన్న రెడ్డి తెలిపారు. విజేతలకు పలువురు అభినందనలు తెలిపారు.

రైసు మిల్లులకు ధాన్యం పంపించుకోవచ్చు

ఆకివీడు, సెప్టెంబరు 18 : సెలక్షన్ ఆప్షన్ ద్వారా రైతులు తమకు నచ్చిన రైస్‌మిల్లులకు ధాన్యం పంపించుకోవచ్చునని వ్యవసాయాధికారి ఎంఆర్వీ ప్రియాంక, తహసీల్దార్ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో అగ్రికల్చరల్ సొసైటీలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ ధాన్యం సేకరణకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమైందన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కస్టోడియన్స్ అధికారులు చూసుకుంటారన్నారు.

● ఉండి : ఖరీఫ్ సీజన్ 2024-25పంటకు సంబంధించి సాధారణ రకం ధాన్యం క్వింటాల్‌కు రూ.2,300లు, గ్రేడ్-ఏ రకం రూ.2,320లగా కనీస మద్ద తు ధరను నిర్ణయించినట్లు ఏవో సంధ్య, తహసీల్దారు నాగార్జున తెలిపారు.

సంక్షిప్త సమాచారం..

- **ఆకివీడు రూరల్** : సిద్దాపురంలోని జడ్పీ పాఠశాలలో ఈ నెల 20 నుంచి స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌కు ఎంపిక జరుగుతుందని మండలం సమన్వయ కర్త మోహన్ తెలిపారు.
- **ఆకివీడు** : ఐఎంఏ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో ఉన్న పునరావాసులకు బుధవారం వైద్యులు, టీడీపీ నాయకులు భోజనాలు అందచేశారు.
- **పాలకొల్లు అర్బన్** : స్థానిక లయన్స్ క్లబ్ హాల్లో బుధవారం పాలకొల్లు పరిసర ప్రాంతాలకు చెందిన ఆర్ఎంపీ, పీఎంపీల సమావేశం అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా పట్టణంలోని ప్రముఖ ఎంపీడీ జనరల్ మెడిసిన్ వైద్యుడు వి.రమేష్ హాజరయ్యారు. అసోసియేషన్ కార్యదర్శి ఎం.శేషగిరి, జయరాజు తదితరులు పాల్గొన్నారు.
- **మొగల్తూరు** : మండల బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్ అధికారులను మండల కమిటీ నాయకులు కలిసి సమస్యలు విన్నవించారు. మండల బీజేపీ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ ఎం.నర్సింహరావు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు డి.రామారావు పాల్గొన్నారు.
- **పాలకొల్లు రూరల్** : ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన పడాల మురళీ కుటుంబనికి ధర్మారావు ఫౌండేషన్ ద్వారా నిత్యావసర వస్తువులు, నూతన దుస్తులు, ఇంటి నిర్మాణానికి 20 సిమెంట్ బస్తాలు అందజేశారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.
- **నరసాపురం రూరల్** : స్థానిక హౌసింగ్ కార్యాలయంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీ పిచ్చయ్య నియోజకవర్గ డీఈ, ఏఈలతో పెండింగ్ ఇళ్లపై చర్చించారు. డీఈ వెంకటేశ్వరరావు, ఏఈ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.